ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16.04.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సివిల్ సర్వీసెస్ 2023 తుది పరీక్షా ఫలితాలను UPSC ప్రకటించింది. ఆధిత్య శ్రీ వాత్సవ మొదటి ర్యాంకు సాధించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 50 మందికి పైగా యూపీఎస్సీకి అర్హత సాధించారు.
2. రానున్న లోక్ సభ ఎన్నికల్లో 17 లోక్ సభ స్థానాలకు గాను 15 సీట్లు గెలిచి మిషన్ తెలంగాణ 15ను పూర్తి చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత, పౌర సరఫరాల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.
3. ఎన్నికల కోడ్‌ను అడ్డుపెట్టుకొని తాము ఇచ్చిన గ్యారంటీల అమలు నుంచి తప్పించుకోవాలని చూస్తే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని బీజేపీ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు.
4. ఎన్నికల ప్రవర్తనా నియామళి అమలు జరిపిన నాటి నుంచి వివిధ పార్టీలపైన, ఆ పార్టీల అభ్యర్థులపైన 200 కేసులు నమోదైనట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

--------------------

**UPSC**

సివిల్ సర్వీసెస్ 2023 తుది పరీక్షా ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన విడుదల చేసింది. ఐఐటీ కాన్పూర్ నుంచి ఎలక్ట్రిక్ ఇంజనీరింగ్ చేసిన ఆదిత్య శ్రీ వాస్తవ మొదటి ర్యాంకు సాధించారు. అనిమేష్ ప్రధాన్ రెండవ ర్యాంకు, తెలంగాణ మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన దోనూరు అనన్య రెడ్డి మూడవ ర్యాంకు సాధించారు. మొదటి 25 ర్యాంకులు సాధించిన వారిలో 10 మంది మహిళలు, 15 మంది పురుషులు ఉన్నారు. ఈ ఫలితాలలో విజయం సాధించిన వారిలో 664 మంది పురుషులు, 352 మంది మహిళలు ఉన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 50 మంది కంటే ఎక్కువ మంది అభ్యర్థులు యూపీఎస్సీకి అర్హత సాధించారు. వారందరిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఇంతమంది అభ్యర్థులు అర్హత సాధించినందుకు ఆయమ ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి మూడో ర్యాంకు సాధించిన దోనూరు అనన్య రెడ్డని ప్రత్యేకంగా అభినందించారు.

**NSD**

----------------------

**ADD UPSC**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2023లో జరిగిన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారందరిని అభినందించారు. వారి కృషి, పట్టుదల, అంకితభావం సత్ఫలితాన్ని ఇచ్చిందని సోషల్ మీడియా వేదికగా తెలిపారు. అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులు వారి ప్రయాణంలో ఇది చివరి అవకాశం కాదని గుర్తు పెట్టుకోవాలని అన్నారు.

**NSD**

-------------------------

**సీఎం రేవంత్ రెడ్డి**

సివిల్స్ -2023 ఫలితాల్లో ప్రతిభ చూపిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఈసారి దాదాపు 50 మందికి పైగా సివిల్ సర్వీసెస్ కు ఎంపికవటం పట్ల ముఖ్యమంత్రి ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన పాలమూరుకు చెందిన దోనూరి అనన్య రెడ్డికి ముఖ్యమంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**PN**

---------------------

UPSC

కాగ  ఉమ్మడి వరంగల్ జిల్లా  చెందిన జయసింహారెడ్డి 103 ర్యాంకు, గీసుకొండ మండలం అనంతరం గ్రామానికి చెందిన సయింపు కిరణ్ కు 568, శివనగర్ కు చెందిన కోట అనిల్ కుమార్కు  764 రాంకు సాధించారు.

**PTC**

--------------------

జనగామ జిల్లా రఘునాథపల్లి వాసి

యూపీఎస్సీ  ఫలితాల్లో  554 ర్యాంక్ సాధించిన  జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రభాకర్- లక్ష్మి దంపతుల మూడవ కుమారుడు ప్రణయ్ కుమార్. గత ఏడాది UPSC పరిక్షలలో  885 ర్యాంకు సాధించాడు.

**పిటిసి,జనగామ జిల్లా**

----------------------------

**UTTAM**

రానున్న లోక్ సభ ఎన్నికల్లో 17 లోక్ సభ స్థానాలకు గాను 15 సీట్లు గెలిచి మిషన్ తెలంగాణ 15ను పూర్త చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత, పౌర సరఫరాల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కోదాడ , హుజూరాబాద్ నియోజకవర్గాల్లో ఈ రోజు జరిగిన ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘు వీర్ రెడ్డితో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేశాయని, బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ తమ ఉనికిని కోల్పోయిందని, బీజేపీకి ఓట్లు అడగడానికతి ఎటువంటి నైతిక హక్కు లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కాగా బీజేపీ సామాన్య ప్రజలను కొత్త హామీలతో మోసం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

**PN**

---------------------------------

**LAXMAN**

రైతులకు వరి పంటకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ .. మాటమార్చి వచ్చే సీజన్ కు ఇస్తామనడంపై బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ తప్పుపట్టారు. ఎన్నికల కోడ్‌ను అడ్డుపెట్టుకొని గ్యారంటీల అమలు నుంచి తప్పించుకోవాలని చూస్తే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ రోజు నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లక్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఈ సీజన్ లో రైతులకు వరి పంట బోనస్ ఇవ్వలేదని, వచ్చే సీజన్‌కు ఇస్తామని చెప్పడం భావ్యం కాదన్నారు. రాష్ట్రంలో 60 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని రైతు స్వరాజ్య వేదిక, కాంగ్రెస్ కిసాన్ సెల్ స్పష్టం చేసినప్పటికి సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ అంశాన్ని ఖండిస్తున్నారని లక్ష్మణ్ చెప్పారు. రైతులు ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడీతో కాలం వెల్లదీస్తోందని విమర్శించారు.

**MIDDAY**

--------------------------

**GHMC**

ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్టుగా, లోక్ సభ ఎన్నికలు నిర్వహించడానికి హైదరాబాదు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలియజేశారు. ఓటర్లు తమ పేరును నమోదు చేసుకోవడానికి 3 లక్షలకు పైగా ఆర్జీలు వచ్చాయని, ఓటర్ల పేరు, చిరునామాలో సవరణలు చేశాక , అర్హులైన ఓటర్లకు రానున్న లోక్ సభ ఎన్నికలలో ఓటు వేసే అవకాశం ఉంటుందని ఆయన వెల్లడించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గాల్లో 45 లక్షల 70 వేల ఓటర్లు ఉన్నారని, అందులో 22 లక్షల 39వేల మంది మహిళలు, 324 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని ఆయన అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలింగ్ ప్రక్రియను వీడియో తీసి రికార్డు చేస్తామని ఆయన తెలియజేశారు. ఐదు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులు నమోదయ్యాయని, 230 స్వాధీనం (Seize) చేసుకున్న కేసులు రిజిస్టర్ అయ్యాయని ఆయన చెప్పారు.

**MSL**

-----------------------------

**EC PARTIES**

ఎన్నికల ప్రవర్తనా నియామళి అమలు జరిపిన నాటి నుంచి వివధ పార్టీలపైన, ఆ పార్టీల అభ్యర్థులపైన 200 కేసులు నమోదైనట్లు ఎన్నికల సంఘం తెలిపింది. మొత్తం ఫిర్యాదుల్లో 169 కేసులపై చర్యలు తీసుకున్నట్లు వివరించింది. లోక్ సభ ఎన్నికల ప్రకటన జారీ అయిన తర్వాత మార్చి 16 నుంచి ఎన్నికల ప్రవర్తనా నియామళి అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే. బీజేపీ నుంచి 51, కాంగ్రెస్ నుంచి 59, ఇతర పార్టీల నుంచి 90 ఫిర్యాదులు నమోదైనట్టు ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలులోకి రావడంతో పార్టీలు, అభ్యర్థులు ఎలాంటి అక్రమ చర్యలకు పాల్పడకుండా అరికట్టగలిగామని పేర్కొంది.

**NSD**

--------------------------

**భద్రాద్రి కొత్తగూడెం శ్రీరామనవమి**

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రేపు జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణం కోసం.. మిథిలా ప్రాంగణాన్ని అందంగా అలకరించారు. అంగరంగ వైభవంగా జరిగే స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పలు ఏర్పాట్లు చేశారు.

**PTC**

----------------------